హుజూరాబాద్‌టౌన్: రంగనాయకుల గుట్టలో సారలమ్మను గద్దెపైకి తీసుకువస్తున్న కోయ పూజారులు

చొప్పదండి: పట్టణంలో సమ్మక్క జాతరను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

రేకుర్తిలో సారలమ్మను గద్దె వద్దకు తీసుకువస్తున్న కోయ పూజారులు, భక్తులు

కొలువుదీరిన సారలమ్మ

- ప్రత్యేక పూజలు చేసిన కోయ పూజారులు
- మొక్కులు చెల్లించుకున్న ప్రజాప్రతినిధులు, నాయకులు

హుజూరాబాద్ టౌన్/ వీణవంక/ శంకరపట్నం/ చొప్పదండి/ సైదాపూర్/ మానకొండూర్ రూరల్/కరీంనగర్ రూరల్, ఫిబ్రవరి 21: మేడారం సమ్మక్క, సారలమ్మ జాతర సందర్భంగా జిల్లాలోని వనదేవతల గద్దెల వద్ద సందడి మొదలైంది. మొదటి రోజు బుధవారం కోయ పూజారులు సంప్రదాయ బద్ధంగా పూజలు చేసి, సారలమ్మతోపాటు పగిడిద్దరాజు, గోవిందరాజును గద్దెలపైకి తీసుకు వచ్చారు. హుజూరాబాద్ రంగనాయకుల గుట్ట వద్ద కొలువుదీరిన సారలమ్మను మున్సిపల్ చైర్‌పర్సన్ రాధిక-శ్రీనివాస్, వైస్ చైర్‌పర్సన్ నిర్మల-శ్రీనివాస్‌తో పాటు కౌన్సిలర్లు దర్శించుకున్నారు. జాతరలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని ఉత్సవ కమిటీ చైర్మన్ రాజిరెడ్డి, వైస్ చైర్మన్ కిరణ్, ఈవో సుధాకర్, ఉత్సవ కమిటీ డైరెక్టర్లు తెలిపారు. వీణవంకలో ఉత్సవకమిటీ చైర్మన్ పాడి కృష్ణారెడ్డి, యస్‌టీవీ సీఈవో పాడి ఉదయ్‌నందన్ రెడ్డి, చల్లూరులో చైర్మన్ కుమారస్వామి, కోర్కల్‌లో హరీష్‌రెడ్డి, పోతిరెడ్డిపల్లిలో గోపాల్‌రెడ్డి, కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో సారలమ్మ గద్దెపై కొలువుదీరింది. ఆయా గ్రామాల ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు. చొప్పదండి మండలం రాగంపేట, ఆర్నకొండ, గుమ్లాపూర్, చొప్పదండి, రామడుగు మండలం గుండి, గోపాల్‌రావుపేట, తిర్మాలాపూర్, రామడుగు గ్రామాల్లో సమ్మక్క-సారలమ్మ జాతర ప్రారంభమైంది. చొప్పదండి పట్టణంలో జాతరను ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కమిటీ సభ్యులతో కలిసి ప్రారంభించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ ఏనుగు రవీందర్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ గుర్రం నీరజ, వైస్ చైర్‌పర్సన్ ఇప్పనపల్లి విజయలక్ష్మి, మాజీ జడ్పీటీసీ సాంబయ్య, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గంగారెడ్డి, రాజశేఖర్, జాతర కమిటీల నిర్వాహకులు పాల్గొన్నారు. సైదాపూర్ మండలం జాగీర్‌పల్లి-సైదాపూర్, వెన్నంపల్లి, మానకొండూర్ మండలం వేగురుపల్లి, కొండపల్కల, లింగాపూర్, దేవంపల్లి గ్రామాల్లో డప్పుచప్పుళ్ల మధ్య సారలమ్మను కోయ పూజారులు గద్దెకు తీసుకురాగా, భక్తులు దర్శించుకున్నారు. కేశవపట్నం వన దేవతల జాతరలో భాగంగా పూజారులు గొడిశాల ఎల్లయ్య, గొడిశాల సారయ్య, జనగాం తిరుపతి, జాతర కమిటీ సభ్యులు సారలమ్మను గద్దెకు తరలించారు. కమిటీ చైర్మన్ స్వామి, పూజారులు, జాతర కమిటీ సభ్యులు పాల్గొన్నారు. కరీంనగర్ రూరల్ మండలం నగునూర్, ఇరుకుల్ల, హౌసింగ్‌బోర్డుకాలనీలోని గద్దెపై సారలమ్మ కొలువుదీరగా, భక్తులు దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. నగునూర్‌లో జాతర కమిటీ చైర్మన్ దిలీప్ గౌడ్, ఇరుకుల్లలో చంద్రయ్య గౌడ్, హౌసింగ్‌బోర్డు కాలనీలో ముత్యం గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

కమాన్‌చౌరస్తా, ఫిబ్రవరి 21: రేకుర్తి జాతర ప్రాంగణంలో గద్దెపైకి మేడారం నుంచి వచ్చిన కోయ పూజారి విష్ణోష్, కార్పొరేటర్లు మాధవీకృష్ణాగౌడ్, రాజశేఖర్, ఆలయ చైర్మన్ శ్రీనివాస్, ఈవో మారుతి స్థానిక ఎరుకల గుట్ట నుంచి జన సందోహం మధ్య సారలమ్మను ఊరేగింపుగా తీసుకొచ్చి ప్రతిష్ఠించారు. అంతకు ముందు ఎరుకల గుట్టపై పూజారి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాగా, గురువారం సమ్మక్క గద్దెపైకి రానుండగా, జాతర ప్రాంగణం కిక్కిరిసిపోనుంది. ఇప్పటికే జాతర ప్రదేశమంతా జనంతో కిటకిటలాడుతుండగా, గురువారం లక్ష వరకు భక్తులు రానున్నారు. భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేసినట్లు దేవాదాయ, మున్సిపల్ అధికారులు తెలిపారు. అలాగే, జాతర ప్రదేశంలో సుమారు 200 మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేశారు. పోలీస్ కంట్రోల్ రూంలో అనుక్షణం సీసీ కెమెరాలను ఉపయోగించి జాతరను పర్యవేక్షిస్తున్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా చర్యలు తీసుకుంటున్నారు. అలాగే, సాన్వి, ఢిల్లీ డిఫెన్స్ అకాడమీ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలు సేవలందిస్తున్నాయి.

422లో 420లు

- ప్రభుత్వ భూమిని పట్టించుకోని అధికారులు
- ఆది నుంచీ వివాదాలకు కేరాఫ్‌గా రామన్నపల్లి
- కబ్జాలు..అక్రమ నిర్మాణాలు.. అమ్ముకొని సొమ్ము చేసుకుంటున్న దళారులు
- ఫిర్యాదులొచ్చినా 'మామూలు'గా తీసుకుంటున్న అధికారగణం
- తాజాగా 'కౌన్సిలర్ గూండాగిరి'తో కళ్లు తెరువని రెవెన్యూ విభాగం
- కబ్జా భూమిని స్వాధీనం చేసుకోని వైనం

వివాదస్పద భూమిలో ఇంటి నిర్మాణం కోసం ముగ్గుపోసిన కబ్జాదారుడు

జమ్మికుంట, ఫిబ్రవరి 21: జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని మూడో వార్డు (రామన్నపల్లి)లోని 422 సర్వే నంబర్ (ప్రభుత్వ భూమి)లో '420'లు పడ్డారు. రాజకీయ పలుకుబడి, అధికారుల అండదండలతో రూ. కోట్ల విలువైన భూములను కొల్లగొట్టారు. దర్జాగా కబ్జా చేసి అక్రమ కట్టడాలు నిర్మించుకున్నారు. కొందరు అమ్ముకుని సొమ్ము చేసుకున్నారు. ఫిర్యాదులు వెల్లువెత్తినా అధికారులు 'మాములు'గా తీసుకుంటున్నారు. రామన్నపల్లిలో భూముల ధరలకు రెక్కలు రావడంతో వివాదాలు నిత్యకృత్యమయ్యాయి. ఇక్కడి పంచాయితీలు, కొట్లాటలతో రెవెన్యూ.. పోలీసులకు కాసుల పంట పండుతున్నదనే ఆరోపణలున్నాయి. అయితే ప్రభుత్వ భూమిని కాపాడేందుకు యత్నించిన ముగ్గురు యువకులపై తాజాగా కాంగ్రెస్ కౌన్సిలర్ మేడిపల్లి రవీందర్ ఇనుప రాడ్‌తో దాడి చేసిన ఘటన జిల్లాలో సంచలనం రేపగా.. కౌన్సిలర్ కబ్జా చేసిన భూమి (ప్లాట్)ను మాత్రమే సర్వే చేశారు. ప్రభుత్వ భూమిగా ధ్రువీకరించుకున్నారు. నివేదిక రూపొందించి చేతులు దులుపుకొన్నారు. ఈ వివాదాస్పద భూమిని స్వాధీనం చేసుకుందామనే సోయి కూడా అధికారులకు లేకపోవడం విమర్శలకు తావిస్తున్నది.

సర్వే నంబర్ 422లో 6. 15 ఎకరాలు..

పదేండ్ల కిందట పంచాయతీగా ఉన్న రామన్నపల్లి, 2014లో జమ్మికుంట మున్సిపల్‌లో విలీనమైంది. జీపీగా ఉన్న సమయంలో భూముల ధరలు అంతంత మాత్రమే. సర్వే నంబర్ 418నుంచి 430కి పైగా ప్రభుత్వ, ప్రైవేట్ భూములున్నాయి. ఈ భూముల నుంచి ఎస్సారెస్పీ కెనాల్ కూడా పోయింది. సర్వే నంబర్ 422లో 6.15 ఎకరాలు ఉండగా, అందులోని ప్రభుత్వ భూమిలో స్కూల్, జీపీ, విద్యుత్ ఆఫీసు నిర్మాణానికి కేటాయించారు. మిగిలిన భూమిని నాటి టీడీపీ సర్కారు హయాంలో పేదలకు నివేశన స్థలాల కింద పంపిణీ చేశారు. అప్పుడు ఎవరికి ఎంత ఇచ్చారు? ప్రభుత్వ కార్యాలయాలకు ఎంత కేటాయించారు? అధికారుల దగ్గర సమాచారం లేదు. అయితే మున్సిపల్‌లో విలీనమైన తర్వాత ధరలకు అమాంతం పెరిగాయి. గజం ధర ₹20వేలకు మించి పలుకుతున్నది. దీంతో నాయకులు, అధికారుల కన్ను వీటిపై పడ్డది. ఇంకేం దొంగ పట్టాలు సృష్టించారు. కబ్జాలు చేశారు. నిర్మాణాలు చేసుకున్నారు. అమ్ముకుని సొమ్ము చేసుకుంటున్నారు. ఇలా అనేక ఫిర్యాదులున్నాయి. అయినా.. ఏ అధికారి ఇటు వైపు చూసిన పాపానపోలేదు. పదేళ్లకు పైగా తాజా కౌన్సిలర్ రవీందర్, అతడి భార్య ఇక్కడే ఎంపీటీసీగా, సర్పంచ్‌గా ప్రజాప్రతినిధులుగా కొనసాగుతుండడం కొసమెరుపు.

సర్వే చేశారు.. వదిలేశారు..

'కౌన్సిలర్ రవీందర్ సర్వే నంబర్ 422లో ప్రభుత్వ భూమిని కబ్జా చేశాడు. బోర్ వేయిస్తున్నాడు' అని పలుసార్లు కలెక్టర్ నుంచి మండల తహసీల్దార్, కమిషనర్‌కు స్థానిక యువకులు ఫిర్యాదులు చేశారు. మంగళవారం అడ్డుకున్న వారిపై రవీందర్ రాడ్‌తో దాడి చేశాడు. బాధితుడు మల్లయ్య ప్రాణాపాయ స్థితిలో ఉన్నాడు. ఇదిలా ఉంటే.. వివాదాస్పద భూమిని రెవెన్యూ అధికారులు సర్వే చేశారు. కౌన్సిలర్ కబ్జా చేసిన భూమి కొంతమేర ప్రభుత్వ స్థలమని గుర్తించారు. నివేదిక రూపొందించి వదిలేశారు. కనీసం భూమిని స్వాధీనం చేసుకోలేదు. ఇదిలా ఉండగా ఇటీవలే శ్మశానవాటికకు కేటాయించిన స్థలం, కాకతీయ కెనాల్‌కు సంబంధించిన భూములను కబ్జా చేశారు. కాలువను చదును చేసి రియల్ ఎస్టేట్ దందా కోసం రోడ్డు వేసుకునే ప్రయత్నాలు చేశారు. ప్రభుత్వ భూములను కబ్జా చేసుకుని నాడు తక్కువ ధరకు సొమ్ము చేసుకున్న దళారులే.. మళ్లీ ధరలు పెరుగడంతో అధికారులకు ఫిర్యాదులు చేస్తూ.. డబ్బులు డిమాండ్ చేస్తున్న ఘటనలు వెలుగులోకి వస్తున్నాయి. నిత్యం భూసెటిల్‌మెంట్లతో రూ. లక్షలు చేతులు మారుతున్నాయి. రామన్నపల్లి పరిసర ప్రాంతాల్లో ప్రభుత్వ భూములను అధికారులు సర్వే చేసి, ఆక్రమణకు గురైన స్థలాలను స్వాధీనం చేసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలి

- మాజీ ఎంపీ బీ వినోద్‌కుమార్
- బాధితులకు రూ. లక్ష ఆర్థిక సాయం అందజేత

బాధితులతో మాట్లాడుతున్న మాజీ ఎంపీ వినోద్‌కుమార్

కార్పొరేషన్, ఫిబ్రవరి 21 : అగ్ని ప్రమాద బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలని కరీంనగర్ మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్ కోరారు. ఈ ఘటన ప్రమాదవశాత్తు జరిగిందా..? లేక ఏమైనా కుట్ర కోణం ఉన్నదా..? అన్న కోణంలో పోలీసులు పూర్తి విచారణ చేయాలని డిమాండ్ చేశారు. నగరంలోని ఇందిరానగర్, ఆదర్శనగర్ మధ్య మంగళవారం మధ్యాహ్నం భారీ అగ్నిప్రమాదం జరిగి గుడిసెలు బుగ్గి కాగా, బుధవారం బాధితులను ఆయన పరామర్శించారు. ప్రమాద వివరాలను అడిగి తెలుసుకున్నారు. తక్షణ అవసరాల కోసం ₹లక్ష అందించారు. అధైర్య పడొద్దని, పేదలను ఆదుకునేందుకు అన్ని విధాలుగా సాయం చేస్తామని భరోసానిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఆర్థిక సాయం అందించి తగిన న్యాయం చేయాలని కోరారు. బాధితులకు వెంటనే తాత్కాలికంగా నివాసాలు ఏర్పాటు చేసేలా చూడాలన్నారు. అందుకు తాము కృషి చేస్తామని చెప్పారు. ముప్పై ఏండ్లుగా ఈ నిరుపేదలు ఇక్కడే జీవిస్తున్నారని, గతంలో చాలా మంది వచ్చి ఈ స్థలాన్ని ఖాళీ చేయాలని వారిని ప్రలోభాలకు గురి చేశారని పేర్కొన్నారు. పేదలకు అవసరమైన సదుపాయాలు కల్పించాలని మేయర్ సునీల్‌రావు, స్థానిక కార్పొరేటర్ వనజ-అశోక్‌రావుకు సూచించారు. ప్రమాద శకలాలను తొలగించి నివాసం ఉండేలా చూడాలన్నారు. ఆయన వెంట మేయర్ సునీల్‌రావు, కార్పొరేటర్ వనజ-అశోక్‌రావు, బీఆర్ఎస్ నాయకులు నాగరాజు, మహేశ్ కుమార్ పాల్గొన్నారు.

బాధితులను అన్ని విధాలా ఆదుకుంటాం

ఘటనా స్థలంలో వివరాలు తెలుసుకుంటున్న మంత్రి పొన్నం ప్రభాకర్

రాంనగర్, ఫిబ్రవరి 21: నగరంలోని ఆదర్శనగర్‌లో మంగళవారం చోటు చేసుకున్న అగ్ని ప్రమాద ఘటనా స్థలాన్ని బుధవారం ఉదయం రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ పరిశీలించారు. అధికారులను వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, బాధితులను ప్రభుత్వం తరపున ఆదుకుంటామని, ఇప్పటికే భోజనం, తాత్కాలిక నివాసం కోసం ఏర్పాట్లు చేశామన్నారు. కాంగ్రెస్ తరపున నిత్యావసరాలు, వంట పాత్రలు అందజేస్తామని, అందుకు తగిన ఏర్పాట్లు చేయాలని నాయకులకు సూచించారు. అనంతరం మాజీ కార్పొరేటర్ నడిపెల్లి అశోక్‌రావు మంత్రి సమక్షంలో తనవంతు సాయంగా ఒక్కో కుటుంబానికి రూ.5 వేలు అందజేస్తానని హామీ ఇచ్చారు. మంత్రి వెంట పీసీసీ కార్యదర్శి వైద్యుల అంజన్‌కుమార్, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, కార్పొరేటర్ మేచినేని అశోక్ రావు, నాయకుడు భాస్కర్ రెడ్డి, తదితరులున్నారు.

బీసీ సంక్షేమ శాఖలో అక్రమాలపై విచారణ చేపట్టాలి

కలెక్టరేట్, ఫిబ్రవరి 21: జిల్లాలోని బీసీ సంక్షేమ శాఖలో కొన్నేళ్లుగా జరుగుతున్న అక్రమాలపై విచారణ జరిపి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కలెక్టరేట్ ఉద్యోగుల సంఘం జిల్లా నాయకులు సుధీర్, రఘునాయకుల రాములు కలెక్టర్‌ను కోరారు. ఈమేరకు బుధవారం కలెక్టరేట్ ఆవరణలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. కొంతమంది అధికారులు వ్యవహరిస్తున్న తీరుతో నిజాయితీతో విధులు నిర్వహించే ఉద్యోగులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తమ స్వలాభం, విధుల నిర్వహణలో బాధ్యతలు వీడి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. అలాంటి వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు వినతిపత్రం అందజేయనున్నట్లు స్పష్టం చేశారు.

కానిస్టేబుల్ అభ్యర్థులకు శిక్షణ ప్రారంభం

రాంనగర్, ఫిబ్రవరి 21: నగరంలోని పోలీస్ శిక్షణ కళాశాలలో బుధవారం పోలీసు అభ్యర్థులకు శిక్షణ ప్రారంభమైంది. శిక్షణ ప్రారంభోత్సవ కార్యక్రమానికి అడిషనల్ డీజీపీ మహేశ్ భగవత్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పోలీసు విధి నిర్వహణలో సేవ ప్రథమ కర్తవ్యమని, దానిని దృష్టిలో పెట్టుకుని ముందుకు సాగితే విజయం వరిస్తుందన్నారు. 9 నెలల పాటు జరిగే శిక్షణలో కరీంనగర్ పీటీసీలో 675 మంది అభ్యర్థులు శిక్షణ పొందనున్నారు. పీటీసీ ప్రిన్సిపాల్ శ్రీనివాస్, డీఎస్పీ మల్లికార్జున్, విజయపాల్‌రెడ్డి, శ్రీనివాస్, మోహన్, పీటీసీ సిబ్బంది, శిక్షణ అభ్యర్థులు పాల్గొన్నారు. అలాగే, సీపీటీసీలో సంగారెడ్డికి చెందిన 235 మంది సివిల్ కానిస్టేబుళ్లకు శిక్షణ ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీపీ అభిషేక్ మొహంతి హాజరై మాట్లాడారు. ఇతర శాఖలకంటే పోలీసుశాఖ ద్వారా ప్రజలకు సేవ లందించే అవకాశం ఎక్కువగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అడిషనల్ డీసీపీ లా అండ్ ఆర్డర్ లక్ష్మీనారాయణ, సీపీటీసీ ఏసీపీ వేణుగోపాల్, ఏఆర్ ఏసీపీ ప్రతాప్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

కానిస్టేబుల్‌కు డీజీపీ సత్కారం

శ్రీనివాస్‌ను సత్కరిస్తున్న డీజీపీ

రాంనగర్, ఫిబ్రవరి 21: ఉత్తర ప్రదేశ్‌లో బుధవారం నిర్వహించిన ఆల్ ఇండియా పోలీస్ డ్యూటీ మీట్‌లో పతకాలు సాధించిన వారిని డీజీపీ రవిగుప్త సన్మానించారు. ఇందులో భాగంగా కరీంనగర్ సీఐడీ కానిస్టేబుల్ కాసుల శ్రీనివాస్‌ను శాలువాతో సత్కరించారు.

సఖీ కేంద్రాన్ని ఆశ్రయిస్తే సత్వర న్యాయం

కలెక్టరేట్, ఫిబ్రవరి 21: మహిళలు, యువతులకు అన్యాయం జరిగితే సఖీ కేంద్రాన్ని ఆశ్రయిస్తే సత్వర న్యాయం జరుగుతుందని కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. నగరంలోని కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో బుధవారం జిల్లా మహిళా సాధికారత కేంద్రం, సఖీ సెంటర్ సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పనిచేసే చోట మహిళలపై వేధింపులను నివారించేందుకు జిల్లా అంతర్గత ఫిర్యాదు కమిటీలను బలోపేతం చేయాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమాధికారి సరస్వతి, మెప్మా పీడీ రవీందర్, డీఈవో జనార్దన్‌రావు, డీఎంహెచ్‌వో సుజాత, సఖీ అడ్మిన్ లక్ష్మి, డీహెచ్‌ఈడబ్ల్యూ కో-ఆర్డినేటర్ శ్రీలత, షీటీం ఇన్‌స్పెక్టర్ శ్రీలత, అడ్వకేట్ మహేశ్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలి

గంగాధర, ఫిబ్రవరి 21 : విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకుని భవిష్యత్తులో ఉత్తమ పౌరులుగా ఎదగాలని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సూచించారు. బుధవారం గంగాధర జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ సెకండ్ ఇయర్ విద్యార్థులకు వీడ్కోలు సమావేశాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ, కళాశాలలో మౌలిక వసతుల కల్పనకు తనవంతు సహకారం అందిస్తామన్నారు. అనంతరం మలబార్ గోల్డ్ సౌజన్యంలో కళాశాల విద్యార్థులకు రూ.1,28,000 చెక్కులను అందజేశారు. మలబార్‌గోల్డ్ ప్రతినిధి విజయ్‌కుమార్, ప్రిన్సిపాల్ ప్రమీల, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మున్సిపల్ కాంప్లెక్స్ అద్దె వసూళ్లపై అధికారుల దృష్టి

కార్పొరేషన్, ఫిబ్రవరి 21: కరీంనగర్ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ఉన్న కమర్షియల్ కాంప్లెక్స్ షాపుల యజమానుల నుంచి అద్దె వసూళ్లపై బల్దియా అధికారులు దృష్టి పెట్టారు. ఈ మేరకు బుధవారం నుంచి ఏళ్ల తరబడిగా పెండింగ్‌లో ఉన్న బకాయిలను వసూలు చేసేందుకు ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశారు. రూ. ఆరు లక్షల 84 వేలు వసూలు చేశారు. అలాగే, షాప్ నంబర్ 20 యజమాని రూ. 13 లక్షల మేరకు బకాయి ఉండగా ఆ షాపును అధికారులు సీజ్ చేశారు. దుకాణాల యజమానులు సకాలంలో అద్దె బకాయిలు చెల్లించాలని బల్దియా రెవెన్యూ ఆఫీసర్ ఆంజనేయులు కోరారు.

శోభాయమానంగా శోభాయాత్ర

డోలు వాయిస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్

కమాన్‌చౌరస్తా, ఫిబ్రవరి 21: జిల్లా కేంద్రంలోని మార్కెట్ రోడ్డు వేంకటేశ్వరస్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం శ్రీవారి శోభాయాత్ర నేత్రపర్వంగా నిర్వహించారు. మార్క్‌ఫెడ్ గ్రౌండ్ వద్ద శోభాయాత్ర ప్రారంభంకాగా, గరుడ వాహనంతో కూడిన ప్రత్యేక రథంపై సర్వాలంకార భూషితుడైన వేంకటేశ్వర స్వామి అందరికీ కనువిందు చేశారు. స్వామి వారికి మంత్రి పొన్నం ప్రభాకర్ పట్టువస్త్రాలు, ఫలాలు సమర్పించి పూజలు నిర్వహించారు. శోభాయాత్ర రాంనగర్, మంకమ్మతోట, తెలంగాణచౌక్, బస్టాండ్, టూటౌన్ పోలీస్ స్టేషన్ మీదుగా ఆలయానికి చేరుకుంది. వేడుకల్లో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, పీసీసీ రాష్ట్ర కార్యదర్శి వైద్యుల అంజన్‌కుమార్, కాంగ్రెస్ కరీంనగర్ నియోజకవర్గ ఇన్‌చార్జి పురుమల్ల శ్రీనివాస్, పార్టీ నగర అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

శోభాయాత్రలో పాల్గొన్న కళాకారులు

వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

చిగురుమామిడి, ఫిబ్రవరి 21: లంబాడిపల్లి గ్రామానికి చెందిన బండారిపల్లి తిరుపతి కూతురు రోషిని- ప్రశాంత్ గౌడ్ వివాహ వేడుకలకు బుధవారం బీఆర్ఎస్ హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే వొడితల సతీశ్‌కుమార్ హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట ఎంపీపీ వినీత, సింగిల్ విండో చైర్మన్ వెంకటరమణారెడ్డి, వైస్ చైర్మన్ మహేందర్ రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు అంజయ్య, జిల్లా నాయకులు శ్రీనివాస్ రెడ్డి, కొమురయ్య, ఎంపీటీసీ మల్లేశం, నాయకులు రమేశ్, తిరుపతి, సంపత్ రెడ్డి, రాజిరెడ్డి, రాజేశ్వర్ రెడ్డి, శ్రీనివాస్, మల్లికార్జున్ రెడ్డి ఉన్నారు. అనంతరం మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకుడు రాంబాబుకు ఇటీవల కాలికి గాయం కాగా, మాజీ ఎమ్మెల్యే సతీశ్‌కుమార్ ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించారు.

షార్ట్ సర్క్యూట్ తో అగ్నిప్రమాదం

రామడుగు(చొప్పదండి), ఫిబ్రవరి 21: రామడుగు మండలం గుండి గ్రామపంచాయతీ కార్యాలయంలో షార్ట్ సర్క్యూట్‌తో బుధవారం స్వల్ప అగ్ని ప్రమాదం జరిగింది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో కరెంటు బోర్డు నుంచి మంటలు వచ్చాయి. స్థానికులు వెంటనే అక్కడున్న వాటర్ ట్యాంక్ సహాయంతో మంటలు ఆర్పివేయడంతో పెను ప్రమాదం తప్పింది.

టాలెంట్ టెస్ట్‌లో విద్యార్థుల ప్రతిభ

చొప్పదండి, ఫిబ్రవరి 21 : గణిత శాస్త్రజ్ఞుడు శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా శ్రీనివాస రామానుజన్ ఫౌండేషన్ నిర్వహించిన రాష్ట్ర స్థాయి గణితం, సైన్స్ టాలెంట్ టెస్ట్‌లో వీణాధారి విద్యార్థులు ప్రతిభ చూపారని పాఠశాల కరస్పాండెంట్ తిప్పర్తి శ్రీనివాస్ బుధవారం తెలిపారు. 8వ తరగతి విద్యార్థి కూన సాత్విక్ రాష్ట్ర స్థాయిలో 4వ ర్యాంకు, 3వ తరగతి విద్యార్థులు అనుమాండ్ల నైనీషా, జాతరకొండ సాక్షిత్ జిల్లా స్థాయిలో 2, 3వ ర్యాంకులు సాధించినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా ప్రతిభ చూపిన విద్యార్థులను కరస్పాండెంట్‌తోపాటు ఉపాధ్యాయులు అభినందించారు.

ఘనంగా వీడ్కోలు సమావేశం

చిగురుమామిడి/ చొప్పదండి/ వీణవంక, ఫిబ్రవరి 21: జిల్లాలోని వివిధ ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో బుధవారం ద్వితీయ సంవత్సరం విద్యార్థుల వీడ్కోలు సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఆటపాటలతో ఆకట్టుకున్నారు. చిగురుమామిడి కళాశాలలో జరిగిన కార్యక్రమానికి జిల్లా ఇంటర్ విద్యాధికారి జగన్‌మోహన్‌రావు, ఎంపీపీ కొత్త వినీతాశ్రీనివాస్ రెడ్డి, జడ్పీటీసీ గీకురు రవీందర్, ఎంపీడీవో మధుసూదన్, కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ సంపత్ హాజరై విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. చొప్పదండి మండలం రుక్నాపూర్ ఆదర్శ పాఠశాలలో నిర్వహించిన విద్యార్థుల వీడ్కోలు సమావేశంలో ప్రిన్సిపాల్ రమేశ్ మాట్లాడారు. వైస్ ప్రిన్సిపాల్ వరప్రసాద్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. వీణవంక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎస్ఐ వంశీకృష్ణ మాట్లాడుతూ, విద్యార్థులు క్రమ శిక్షణతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. ప్రిన్సిపాల్ కే రాజిరెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇరువర్గాల మధ్య స్వల్ప తోపులాట

వీణవంక, ఫిబ్రవరి 21: మండల కేంద్రంలో సమ్మక్క-సారలమ్మ జాతర సందర్భంగా ఇరు వర్గాల మధ్య స్వల్ప తోపులాట జరుగగా, పోలీసులు జోక్యం చేసుకొని సర్దుమణిగేలా చేశారు. పోలీసులు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. జాతరకు బుధవారం సారలమ్మను వనం నుంచి గద్దెకు ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి ఇంటి ముందు నుంచి తీసుకు వెళ్తున్నారు. ఈ క్రమంలో ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి, జాతర నిర్వహిస్తున్న యస్‌టీవీ సీఈవో పాడి ఉదయ్‌నందన్‌రెడ్డి వర్గాల మధ్య స్వల్ప తోపులాట జరిగింది. వెంటనే గమనించిన ఎస్ఐ వంశీకృష్ణ, పోలీస్ సిబ్బంది ఇరువర్గాలను అక్కడి నుంచి పంపించేశారు.

IN THE HIGH COURT OF JUDICATURE FOR THE STATE OF TELANGANA AT HYDERABAD
W.P.No. 11224 OF 2023

Between:
Smt. Burra Srujana, W/o Sri Venkateshwarulu, Aged about 45 Years, Occ. Agriculture and Housewife, R/o. Jammikunta Village and Mandal, Karimnagar District ... Petitioner
And
1. The State of Telangana represented by its Principal Secretary, Revenue Department Secretariat Buildings, Hyderabad.
2. The District Collector, Karimnagar District, Karimnagar
3. The Tahsildar Jammikunta Revenue Mandal, Karimnagar District
4. Smt. Pathi Anantalakshmi Devi, W/o. Sri Sai Reddy, Aged about 70 Years, Occ. Housewife, Jammikunta Village & Mandal, Karimnagar District. ...Respondents

To,
R4 Smt Pathi Anantalakshmi Devi, W/o. Sri Sai Reddy, Aged about 70 Years, Occ. Housewife, Jammikunta Village & Mandal, Karimnagar District

NOTICE
Please take notice that the petitioner has filed the above Writ Petitioner to issue a writ order or direction more particularly one in the nature of a writ of mandamus declaring the inaction of the District Collector, Karimnagar District in not disposing of the online applications bearing Appl. No. RC2300000900, RC2300000905 and RC2300000896, dated 18-01